

తెలంగాణ

ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 266 శనివారం 31 అక్టోబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఏ కూటమికీ రాని పూర్తి మెజారిటీ

మ్యాజిక్ ఫిగర్ 61 సీట్లకు గాను 53 సీట్లకే పరిమితమైన నెతన్యాహు కూటమి
ప్రభుత్వ ఏర్పాటుకు విపక్షాల మంతనాలు
ఫలితాలను తారుమారు చేశారంటూ అరబ్ పార్టీలపై నెతన్యాహు ఆరోపణలు 2



విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాల పై చర్యలు తీసుకుంటామన్న వాన్స్

అమెరికన్లను తొలగించి విదేశీయులను నియమించే కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నామని వెల్లడి
తయారీ రంగంలో 670 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటన
యువతకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడి 2



రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూముల కాపాడినట్లు ప్రకటన

మియాపూర్‌లో 550 ఎకరాల పై సుప్రీంకోర్టు తీర్పు
భూముల విలువ రూ.50 వేల కోట్లు అని సీఎం వెల్లడి
కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పై భూ ఆక్రమణ ఆరోపణలు
భూముల విక్రయ నిధులతో అభివృద్ధి పనుల ప్రతిపాదన



మియాపూర్‌లో 550 ఎకరాల భూమి పై సుప్రీంకోర్టు తీర్పు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా రావడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూముల పరిరక్షణ, గతంలో జరిగిన భూ లావాదేవీలపై మాట్లాడారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కాపాడినట్లు తెలిపారు. – మిగతా2లో

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించం



ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు ప్రభుత్వానికి దక్కిన వరుస న్యాయ విజయాలని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమి పై సుప్రీంకోర్టు లో ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని వెల్లడించారు. – మిగతా2లో



2

ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్

సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర



ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని హెచ్చరిక
డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయాలని డిమాండ్
డంపింగ్ యార్డ్ వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆవేదన 2

హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆకాశ్ ను ఖరారు చేసిన కల్వకుంట్ల కవిత

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తెలంగాణ రక్షణ సేన
హైదరాబాద్ అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ ఆకాశ్ కొల్లూరు ఖరారు
ఎన్నికల పరిశీలకుడిగా డాక్టర్ చిట్నేని రఘు నియామకం



2

కాంగ్రెస్ పార్టీ తమ పై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ


2

గాంధీ సరోవరం పేరిట పేదల ఇళ్లు కూల్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్న రాంచందర్
విపక్షాల 'మాక్ పార్లమెంట్' ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శ

రూ.1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూములు కాపాడినట్లు ప్రకటన

మియాపూర్ భూముల వివాదాన్ని గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కేసీఆర్, ఆయన అనుచరులు కలిసి భూములు కొల్లగొట్టే ప్రయత్నం చేశారన్నారు. మియాపూర్‌లో 550 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలని చూశారని ఆరోపణలు గుప్పించారు. సుప్రీంలో బలమైన వాదనలు వినిపించి భూములను కాపాడామన్నారు. సుప్రీం తీర్పు రాగానే భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. అవసరమైతే భూములను వేలం వేసి పేదల కోసం ఖర్చు చేస్తామని వెల్లడించారు. ఐఎమ్‌జీ భూముల అంశంలోనూ కోర్టుల్లో బలంగా వాదనలు వినిపించామని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. మంచిరేవులలోని 143 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కేటీఆర్ ప్రయత్నించారని ఆరోపించారు. ఈ అంశంపైనా కోర్టుల్లో కొట్లాడి భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 50ఎకరాలు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు కేటాయించినట్లు వివరించారు. తాము అధికారంలోకి వచ్చాక కబ్జాకోరల్లో చిక్కుకున్న ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని సీఎం తెలిపారు. కంచె గచ్చిబౌలి, మామిడిపల్లి భూములను కొట్టేసేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తే న్యాయపోరాటంలో గెలిచామని సీఎం అన్నారు. గుర్రంగూడ అటవీ భూములను కేటీఆర్ అనుచరులు కబ్జాకు ప్రయత్నిస్తే సుప్రీం కోర్టులో పోరాడామని తెలిపారు. ప్రభుత్వం పోరాటంతో అది అటవీ భూమి అని సుప్రీం కోర్టు తెల్చి చెప్పిందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేకు నజరానాగా అప్పగిస్తే సుప్రీం కోర్టులో పోరాడి రక్షించామని చెప్పుకొచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల భూ ఆక్రమణలను అడ్డుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 3 ఏళ్లలో రూ.1.50 లక్షల కోట్ల విలువైన భూములను రక్షించామన్నారు. వనరుల సమీకరణకు నియమించిన మంత్రివర్గం ఉపసంఘం ఈ భూముల విక్రయం ద్వారా వచ్చే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులపై అధ్యయనం చేస్తుందని రేవంత్ వెల్లడించారు. హరీశ్ రావు మామ హనుమంత రావు కబ్జా పెట్టిన భూములను సర్వే చేయకుండా అధికారులను అడ్డుకుంటున్నారని.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారన్నారు. భూముల ఆక్రమణపై ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అనేక తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. శాసనసభలో చర్చించి చర్యలకు దిగితే తేలు కుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మియాపూర్ భూములపై ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వస్తే బీఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని రేవంత్ ప్రశ్నించారు. కనీసం రెవెన్యూ అధికారులను ఎందుకు అభినందించడం లేదని నిలదీశారు. పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై ఉమ్మడి రాష్ట్రంలో కేసులు వేసిన కేసీఆర్, హరీశ్ రావు.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని స్వాధీనం చేసుకోలేదని అడిగారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరిపై కేసులు వేశారో వారితో కేసీఆర్, హరీశ్ రావు లాలూచీ పడ్డారని ఆరోపించారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఈటల పాదయాత్ర

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌ను తరలించాలనే డిమాండ్‌తో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర ఉద్రిక్తంగా సాగుతోంది. ఈ క్రమంలో ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేంతవరకే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చే వరకు తన యాత్ర ఆగదని ఆయన హెచ్చరించారు. పనిలేక తిరుగుతున్నానంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న విమర్శల పై ఈటల ఘాటుగా స్పందించారు. "డంపింగ్ యార్డ్ తొలగింపు కోసం నేను పాదయాత్ర చేస్తుంటే, ఈటల రాజేందర్‌కు పనిలేక తిరుగుతున్నాడని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కేవలం డంపింగ్ యార్డ్ తరలించేదాకా మాత్రమే కాదు.. మీ ప్రభుత్వం కూలిపోయే వరకు నేను తిరుగుతూనే ఉంటా" అని ఆయన స్పష్టం చేశారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ రీసైక్లింగ్ కోసం అయ్యే ఖర్చుపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) సిద్ధం చేయాలని ఈటల డిమాండ్ చేశారు. నివేదిక ఇస్తే, ప్రధానమంత్రి మోదీని ఒప్పించి అవసరమైన నిధులను తానే తీసుకొస్తానని ప్రకటించారు. ఒకవేళ తాను నిధులు తీసుకురావడంలో విఫలమైతే, రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సవాల్ విసిరారు. అక్టోబర్ 27న ఏదులాబాద్‌లోని శ్రీరంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఈటల తన పాదయాత్రను ప్రారంభించారు. డంపింగ్ యార్డ్ కాలుష్యం వల్ల పరిసర గ్రామాలు, కాలనీల్లోని ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోందని, గాలి, భూగర్భ జలాలు కలుషితమ వుతున్నాయని, తక్షణమే దాన్ని తరలించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆకాశ్ ను ఖరారు చేసిన కల్వకుంట్ల కవిత

రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కల్వకుంట్ల కవిత తమ పార్టీ అభ్యర్థులను ఖరారు చేశారు. హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పార్టీ అభ్యర్థిగా ప్రముఖ జర్నలిస్ట్ ఆకాశ్ కొల్లూరు పేరును ప్రకటించారు. సుమారు 20 ఏళ్లుగా జాతీయ మీడియా రంగంలో పనిచేస్తున్న ఆకాశ్ కొల్లూరు... ఇండియాటుడే, రిపబ్లిక్ టీవీ, సీఎన్ఎన్ న్యూస్ 18, డైలీ హంట్ వంటి సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గోల్డ్ మెడల్‌తో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. విద్యావంతుడు, జాతీయ మీడియా అనుభవం ఉన్న బీసీ నేత కావడంతో పట్టభద్రుల మద్దతు తమకే లభిస్తుందని టీఆర్ఎస్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఇప్పటికే వరంగల్ – ఖమ్మం – నల్గొండ స్థానం నుంచి బీసీ వర్గానికి చెందిన నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను టీఆర్ఎస్ బరిలో దింపిన సంగతి తెలిసిందే. తాజా ప్రకటనతో రెండు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ బీసీలనే నిలబెట్టినట్లయింది. ఈ ఎన్నికల కోసం హైదరాబాద్ స్థానానికి అబ్జర్వర్‌గా డాక్టర్ చిట్నేని రఘును... రెండు నియోజకవర్గాల ఎన్నికల వ్యూహాలు, వార్ రూమ్ ఇన్‌చార్జ్‌గా న్యాయవాది రామ్ కల్యాణ్ చల్లాను నియమిస్తూ కవిత నిర్ణయం తీసుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ తమ పై తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపణ

మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును బీజేపీ అడ్డుకుంటోందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మండిపడ్డారు. మూసీ ప్రక్షాళనను తమ పార్టీ వ్యతిరేకించడం లేదని, అయితే 'గాంధీ సరోవరం' పేరిట పేదల ఇళ్లను కూల్చివేయడాన్ని మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. పేదల ఇళ్లకు ఎలాంటి నష్టం జరగకుండా మూసీని శుభ్రపరిచే ప్రణాళికలు ప్రభుత్వం సిద్ధం చేయాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం, మూసీ ప్రక్షాళన పేరుతో వేల కోట్లు ఖర్చు చేయడానికి సిద్ధమవ్వడం విచిత్రంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు ఇంత పెద్ద మొత్తంలో నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీలో విపక్షాలు తలపెట్టిన 'మాక్ పార్లమెంట్'పైనా రాంచందర్ రావు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ నేతలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో యూపీఏ హయాంలో ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలో మాక్ పార్లమెంట్ నిర్వహిస్తే, దాన్ని ఎందుకు నిర్వహిస్తున్నారని సోనియా గాంధీ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్లమెంట్‌ను ప్రజాస్వామ్య దేవాలయంగా అభివర్ణించిన కాంగ్రెస్ నేత, మాజీ స్పీకర్ మీరా కుమార్ విషయాన్ని ప్రస్తావిస్తూ... ఇప్పుడు అదే కాంగ్రెస్ నేతలు రాజకీయ స్వలాభం కోసం ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్

రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోలు) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీఈవోల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది. సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అదేవిధంగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.

గణాంకాల వివరాలు

ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు. అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై విచారణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్లు జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు. ఇక, ఆంధ్రప్రదేశ్ విషయాని కొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. పరిశీలన తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో చోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించం

ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కంచె గచ్చిబౌలి నుంచి మియాపూర్ వరకు ప్రభుత్వానికి దక్కిన వరుస న్యాయ విజయాలని పేర్కొన్నారు. కంచె గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి అనుకూల తీర్పు వచ్చిందని వెల్లడించారు. హైదరాబాద్‌లో శుక్రవారం మీడియాతో మంత్రి పొంగులేటి మాట్లాడారు. తాజాగా మియాపూర్ భూముల విషయంలోనూ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో విజయం వరించిందని తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడుతాం..

దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ వివాదాల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రెవెన్యూ, న్యాయశాఖ, ప్రభుత్వ న్యాయవాదుల మధ్య సమన్వయంతో న్యాయపోరాటం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.పాత భూ రికార్డులు, రెవెన్యూ ఆధారాల పరిశీలనతో ప్రభుత్వ హక్కులను పరిరక్షిస్తున్నామని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూములు.. రాష్ట్ర ప్రజల ఉమ్మడి ఆస్తి అని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. న్యాయపోరాటంలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ అధికారులు, న్యాయ నిపుణులకు మంత్రి అభినందనలు తెలిపారు. భవిష్యత్తు తరాల ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను కాపాడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాల పై చర్యలు తీసుకుంటామన్న వాన్స్

అమెరికన్ల ఉద్యోగాలను విదేశీ కార్మికులకు కట్టబెట్టే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడే సంస్థలు, అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే కంపెనీల యాజమాన్యాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. టెక్సాస్‌లోని వెదర్‌ఫోర్డ్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సార్వ భౌమాధికారం అంటే అమెరికా పౌరుల ప్రయోజనాల ను కాపాడటమేనని వాన్స్ అన్నారు. అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే సంస్థలపై చర్యలు తీసు కుంటున్నట్లు చెప్పారు. అయితే ఏయే కంపెనీలపై దర్యాప్తు జరుగుతోంది? ఏ వీసా కేటగిరీకి సంబంధించి అక్రమాలు జరిగాయి? అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అమెరికా కార్మికులకు మేలు చేసేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని వాన్స్ చెప్పారు. దేశంలో కొత్తగా 670 బిలియన్ డాలర్ల తయారీ రంగ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో టెక్సాస్ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. యువత సొంత ఇల్లు కొనుగోలు చేయగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని వాన్స్ తెలిపారు. వాల్‌స్ట్రీట్ సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులు ఇళ్ల కొనుగోళ్లపై చూపే ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టిప్స్ ద్వారా వచ్చే ఆదాయం, అదనపు పని గంటల వేతనాలు, సీనియర్లకు పన్ను ఉపశమనం కల్పించే చర్యలను ప్రస్తావించారు. చిన్నపిల్లలున్న కుటుంబాలకు ప్రయో జనాలు పెంచడంపైనా మాట్లాడారు. యువత సొంత ఇళ్లు కొనుక్కొని, కుటుంబాలను ఏర్పరచుకుని, స్థిరమైన ఉద్యోగాలతో జీవించే పరిస్థితులు రావాలని వాన్స్ ఆకాంక్షించారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ మందులు కొనాలా? ఆహారం కొనాలా? అని ఆలోచించాల్సిన పరిస్థితులు తన కుటుంబంలో ఉండేవని చెప్పారు. సామాన్య కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యతగా అభివర్ణించారు. కెన్ పాక్స్‌టన్ అమెరికా సెనేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాన్స్ ఈ సభలో పాల్గొన్నారు. ఉద్యోగాలు, సరిహద్దు భద్రత, ఇంధన ఉత్పత్తి, జీవన వ్యయాల తగ్గింపును ప్రస్తావిస్తూ రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఓటర్లను కోరారు.

ఇజ్రాయెల్ ఎన్నికల్లో ఏ కూటమికీ రాని పూర్తి మెజారిటీ

ఇజ్రాయెల్ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల తుది ఫలితాలు వెలువడగా, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లభించలేదు. దీంతో దేశంలో హంగ్ పార్లమెంట్ ఏర్పడింది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నేతృత్వంలోని రైట్-వింగ్ కూటమికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది.ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 61 సీట్ల మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోవడంలో ఈ కూటమి విఫలమైంది. సెంట్రల్ ఎలక్షన్స్ కమిటీ గురువారం విడుదల చేసిన తుది గణాంకాల ప్రకారం.. నెతన్యాహు కూటమి 53 స్థానాలకే పరిమితమైంది. మరోవైపు, విపక్ష కూటమి 48 సీట్లు గెలుచుకుంది. ఈ నేపథ్యంలో 19 స్థానాలను కైవసం చేసుకున్న అరబ్ పార్టీలు ప్రభుత్వ ఏర్పాటులో అత్యంత కీలకంగా, కింగ్ మేకర్లుగా అవతరించాయి. నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీ 27 సీట్లతో అతిపెద్ద పార్టీగా నిలిచినప్పటికీ, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం మాత్రం కొరవడింది. ఈ ఎన్నికల ఫలితాలు నెతన్యాహు రాజకీయ భవిష్యత్తును ప్రమాదంలో పడేశాయి. ఒకవేళ ఆయన ప్రధాని పదవి కోల్పోతే, తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుంది. దీర్ఘకాలంగా ఆయనపై ఉన్న అవినీతి ఆరోపణలపై విచారణ వేగవంతం కావడమే కాకుండా, 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన దాడికి సంబంధించిన భద్రతా వైఫల్యాలపై కూడా అధికారిక దర్యాప్తు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ కారణాల వల్లే అధికారంలో కొనసాగేందుకు ఆయన తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని, ప్రభుత్వ ఏర్పాటుకు విపక్షాలు ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. నెతన్యాహు ప్రధాన ప్రత్యర్థి, మాజీ సైన్యాధిపతి గాడీ ఐసన్‌కోట్ కొన్ని షరతులతో అరబ్ పార్టీలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలిచ్చారు. పార్లమెంట్ స్పీకర్‌ను మార్చడం పై విపక్షాలు దృష్టి సారించాయి.

సంపాదకీయం

పోలవరం నిర్వాసిత గ్రామాల్లో ఎన్నికలు వాయిదా వేయాలి!



వాళ్లు తరతరాలుగా జీవించిన భూమిని, అడవిని, గలగల పారే గోదావరిని కోల్పోయారు. చివరికి వారి నివాసపు గుర్తింపును నిర్ణయించే పంచా యతీలను కూడా కోల్పోతున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల విష యంలో పంచాయతీ స్వపరిపాలన ఒక తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని ఐదో షెడ్యూల్, పెసా చట్టం కల్పించిన ప్రత్యేక హక్కులు, పునరావాస కాలనీలకు చేరకుండా ఆదివాసీలను వెక్కిరిస్తు న్నాయి. దేవీపట్నం మండలంలోని 13,741 మంది గిరిజన, గిరిజనేతర ప్రజలకు ప్రాతినిధ్యం వహించిన ఆరు పంచాయతీలు పోలవరం ప్రాజెక్టు ముంపు వల్ల ఇప్పుడు ఉనికిలో లేవు. ఆ పంచాయతీలు వాటి సరిహ ద్దులన్నీ కొన్ని గోదావరిలో పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా మునిగాయి. ప్రభుత్వాల నిర్వాకాల ఫలితంగా సమగ్ర పునరావాసాన్ని, గ్రామం ఒక యూనిట్‌గా పూర్తి పునరావాసాన్ని ఆ ప్రజలు పొందలేక పోయారు. ప్రతి పంచాయతీ అనేక ముక్కలుగా మారి నిర్వాసితులందరూ చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్లు పోయారు. సంఘాలుండి, సంఘటిత నిర్మాణాలు ఉన్న చోట తమ ఉనికిని, అస్తిత్వాన్ని నిలబెట్టుకోవటానికి పెనుగులా డుతున్నారు. అలాంటి పెనుగులాటలో పూర్వపు దేవీపట్నం మండలానికి చెందిన కొండమొదలు ప్రజానీకం ఉన్నారు. 2022లో మెజారిటీ ఆదివాసీ ప్రజానీకం, తమ జీవనాధారానికి అనువైన చోటుగా గంగవరం మండలంలోని నేలదోనెలపాడు గ్రామ పరిసరాలను పునరావాస ప్రాంతంగా ఎంచుకున్నారు. 2022 ఏప్రిల్ 19న కలెక్టర్‌ను, ఆఫీసర్లను ఆహ్వానించి కొత్త కాలనీలోకి ప్రవేశించారు. అప్పటి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను ఏజెన్సీ పునరావాస కాలనీలను ప్రత్యేక పంచాయతీలుగా చేయాలని, పాత గ్రామాల నుంచి డీ నోటిఫై చేసి కొత్త పంచాయతీలను ఏర్పరచాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 63 ప్రాతిపదికన... కనీసం 500 మంది ఆదివాసీ ఓటర్లు ఉండి, పంచాయతీ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న గిరిజన గూడేలను, పునరావాస కాలనీలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రకటించాలని అధికారులను డిమాండ్ చేశారు. దేవీపట్నం మండలంలోని ఆరు గిరిజన, గిరిజనేతర పంచాయతీల పునర్వ్యవస్థీకరణ కోసం రంపచో డవరం పంచాయతీ అధికారి వివరమైన నివేదికను సమర్పించారు. ప్రభుత్వం కూడా పంచాయతీల డీ నోటిఫికేషన్ కోసం ఆదేశాలు ఇచ్చింది. కానీ ఇంతలో ఏం జరిగిందో ఆ ఆదేశాలు ఉపసంహరించుకున్నారు. దీంతో నిర్వాసిత ప్రజలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోని పోలవరం మండలం నిర్వాసిత గ్రామాలు కూడా ఇదే విధంగా ప్రతి గ్రామం మూడు నాలుగు చోట్ల-- కొన్ని పోలవరం మండలంలో, కొన్ని బుట్టాయిగూడెం మండలంలో, కొన్ని జీలుగుమిల్లి మండలంలో పునరావాసాన్ని పొందాయి. స్థానిక నిధుల కేటాయింపు, అభివృద్ధి పనుల్లో నిర్వాసిత కాలనీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. వీటన్నిటినీ పట్టించుకోకుండా ప్రభుత్వం ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాల్లో మునిగిపోయింది. కొత్త ఓటర్ లిస్ట్ ఆధారంగా ఎన్నికలు జరుపుతామని ఎన్నికల కమిషనర్ ప్రకటించారు. ఇప్పుడు ఉనికిలో లేని పంచాయతీలకు ఎన్నికలు ఎక్కడ నిర్వహిస్తారు? ఈ నిర్వాసితులందరినీ ఏదో ఒక పంచాయతీలో కలపటం ద్వారా అక్కడ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు పాత-- కొత్తల మధ్య గందరగోళాలు పడుతున్నారు. ఇప్పటికే స్థిరపడిన గ్రామాల్లోని తమ వార్డుల్లో లేదా పంచాయతీల్లో నాయకత్వం వహించే అవకాశం కోల్పోతా మని భయపడుతూ కొత్తగా వచ్చిన నిర్వాసితులను అనుమా నంగా, విద్వేషంతో చూసే ప్రమాదం ఉంది. పుట్టిన మట్టిని, నదిని, జీవన మూలా లను కోల్పోయిన ప్రజలకు పంచాయతీ పాలన కూడా దూరమవడం అంటే వారి ప్రజాస్వామిక ఉనికినే దెబ్బతీయడం. గతం లో సాగించిన ఆందోళనలో భాగంగా ఎన్నికలు ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 12న ఏజెన్సీ గిరిజన సంఘం నాయకత్వాన వందలాది మందితో రంపచో డవరంలో ధర్నా నిర్వహించి, పునరావాస కాలనీలను ప్రత్యేక పంచాయ తీలుగా ప్రకటించే వరకు ఎన్నికలు నిర్వహించరాదని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఉంచిన నిషేధాన్ని ఎత్తివేసి పోలవరం, ఏలూరు జిల్లా ఆదివాసీ ప్రాంతాల పంచాయతీల హద్దులను డీ నోటిఫై చేసి, కొత్త పంచాయతీలను పునర్వ్యవస్థీకరించి కొత్త, పాత గ్రామాలన్నీ సామరస్యంతో జీవించే స్థితిని నెలకొల్పాలి. గిరిజన సంఘం డిమాండ్ చేసినట్లుగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత ప్రాంతాల్లో ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేయాలి. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన గిరిజనులు సాగిస్తున్న న్యాయమైన పోరాటానికి రైతు సంఘాలు, పౌర హక్కుల సంఘాలు సంఘీభావం ప్రకటించాలి.

టాస్క్ ఫోర్స్ -- షంషాబాద్ జోన్ -- ఆధార్ మరియు పాన్ కార్డులలో ఫోటోలు, పుట్టిన తేదీలను అక్రమంగా మార్చిన వ్యక్తి అరెస్టు





అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్ తెహెల్కా న్యూస్

కమిషనర్ టాస్క్ ఫోర్స్ (షంషాబాద్ జోన్) బృందం మరియు పహాడీషరీఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో, ఆధార్ కార్డులు మరియు పాన్ కార్డుల వంటి గుర్తింపు పత్రాలను అనధికా రికంగా మార్చడం, ఫోర్జరీ చేయడం వంటి అక్రమా లకు పాల్పడుతున్న ఒక వ్యక్తిని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేశారు.

-నిందితుడి వివరాలు:

చ. మహాదేవ్, వయస్సు 36 ఏళ్లు, వృత్తి: వ్యాపారం (జెరాక్స్ షాపు), నివాసం: ఇంటి నం. 5-13/2, శ్రీరామ్ కాలనీ, జల్పల్లి, రంగారెడ్డి జిల్లా.

-స్వాధీనం చేసుకున్నవి:

1)నగదు రూ. 5,000/-
2)నకిలీ/మార్పులు చేసిన 60 ఆధార్ కార్డులు
3)02 పాన్ కార్డులు
4)01 ల్యాప్‌టాప్
5)01 ప్రింటర్
6)01 లామినేషన్ మెషిన్
7)01 మొబైల్ ఫోన్

నేపథ్యం మరియు నేర పద్ధతి (Modus Operandi):

నిందితుడు చ. మహాదేవ్ 7వ తరగతి వరకు చదువు కున్నాడు. ఇతను 'కవిత ఏ టు జెడ్ ఆన్‌లైన్ సర్వీసెస్' (KAVITHA A TO Z ONLINE SERVICES) పేరుతో బుద్వేల్, శ్రీరామ్ నగర్ కాలనీలో ఒక జెరాక్స్ కేంద్రాన్ని నడుపుతున్నాడు. కుటుంబ పోషణకు తన ఆదాయం సరిపోకపో వడంతో, సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయి ంచుకున్నాడు. ఇందుకోసం ఆధార్ కార్డులు, పాన్ కార్డులను ఫోర్జరీ చేయడం, వాటిలోని వివరాలను మార్చడం వంటి అక్రమ మార్గాలను ఎంచుకున్నాడు. తన నివాసంలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, ఆధార్ మరియు పాన్ కార్డులలో పేర్లు, ఫోటోలు, పుట్టిన తేదీలు, చిరునామాలు వంటి వివరాలను అక్రమంగా మార్చడం మొదలుపెట్టాడు. ఇలా తయారు చేసిన నకిలీ కార్డులను వినియో గదారులు హైదరాబాద్ మరియు దాని పరిసర ప్రాంతాల్లోని ప్రైవేట్ ఫ్యాక్టరీలలో ఉద్యోగాల కోసం, మొబైల్ సిమ్ కార్డులు పొందడానికి, మరియు వివిధ ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఉపయోగి స్తున్నారు. నిందితుడు అవసరమున్న వ్యక్తులకు డబ్బు తీసుకుని ఇటువంటి నకిలీ ఆధార్ కార్డులను జారీ చేస్తున్నాడు. పుట్టిన తేదీని మార్చడానికి రూ. 300/- మరియు ఆధార్ కార్డులోని అన్ని వివరాలను మార్చ డానికి రూ. 700/- నుండి రూ. 1,000/- వరకు వసూలు చేస్తున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు, హైదరాబాద్ నగరంలోని షంషాబాద్ జోన్, కమిషనర్ టాస్క్ ఫోర్స్ బృందం నిందితుడు చ. మహాదేవ్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న పైన పేర్కొన్న వస్తువులను స్వాధీనం చేసుకుంది. అనంతరం, నిందితుడిని మరియు స్వాధీనం చేసు కున్న వస్తువులను తదుపరి చర్యల నిమిత్తం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ అరెస్టు ప్రక్రియలో షంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. కృష్ణ మోహన్, ఎస్.ఐ.లు శ్రీ ఎస్. శేషు, కె. మన్సూర్ అలీ, ఎన్. నర్సింగ్ రావు, షంషాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు పహాడీషరీఫ్ పోలీసులు పాల్గొన్నారు. (కె.ఎస్. రావు) అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టాస్క్ ఫోర్స్, షంషాబాద్ & రాజేంద్రనగర్ జోన్లు, హైదరాబాద్ నగరం

సకాలంలో స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

- ఆత్మహత్యాయత్నం నివారించిన పోలీసులు.
- ఫోన్‌లోనే కౌన్సెలింగ్ చేసిన ఎస్ఐ కొండ విజయ్.
- సిబ్బందిని అభినందించిన ఎస్పీ రాజేష్ చంద్ర.

కామారెడ్డి, అక్టోబరు 30 (తెహెల్కా న్యూస్):

కుటుంబ సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహ త్యకు యత్నించిన వ్యక్తిని కామారెడ్డి జిల్లా మాచారెడ్డి పోలీసులు సకాలంలో స్పందించి కాపాడారు. అనంతరం కౌన్సెలింగ్ నిర్వహించి క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పోతారం గ్రామానికి చెందిన 36 ఏళ్ల వ్యక్తి కుటుంబ సమస్యల నేపథ్యంలో భార్యతో గొడవపడి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఆవేశంలో ఆత్మ హత్య చేసుకుంటానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లిపోయాడు.

-డయల్ 112కు సమాచారం

ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే డయల్ 112కు సమాచారం అందించారు. దీంతో జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ అప్రమత్తమై మాచారెడ్డి పోలీసులకు సమాచారమిచ్చింది. వెంటనే స్పందిం చిన ఎస్ఐ కొండ విజయ్ సదరు వ్యక్తికి ఫోన్ చేసి మాట్లాడారు. ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని, ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ఫోన్‌లోనే కౌన్సెలింగ్ ఇచ్చారు. మరోవైపు పోలీసు సిబ్బంది సుధాకర్‌రెడ్డి, నరేందర్ అతని ఆచూకీ గుర్తించి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ ఫోన్‌లో మాట్లాడ ుతుండగానే అక్కడికి చేరుకున్న సిబ్బంది అతన్ని



సురక్షితంగా పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారు.

-భార్యాభర్తలకు కౌన్సెలింగ్

అనంతరం భార్యాభర్తలిద్దరికీ కౌన్సెలింగ్ నిర్వహించి, సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఆపై అతన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ మాట్లాడుతూ., జీవితం ఎంతో విలువైనదని, ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదన్నారు. మానసిక ఒత్తిడిలో ఉన్నవారికి కుటుంబ సభ్యులు అండగా నిలవాలని సూచించారు. ఆపదలో ఉన్నవారిని గుర్తిస్తే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని కోరారు. సకాలంలో స్పందించి ప్రాణాన్ని కాపాడిన ఎస్ఐ, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

- సరుకుల కొరత రాకుండా ముందస్తు చర్యలు.
- ప్రజలు ఆందోళన చెందొద్దు.
- కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

కామారెడ్డి, అక్టోబరు 30 (తెహెల్కా న్యూస్):

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో జిల్లాలో నిత్యావసర సరుకుల లభ్యత, వప్పుధాన్యాల నిల్వలు, మార్కెట్ ధరలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సరుకుల సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబం ధిత అధికారులను, వ్యాపారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., ప్రజలకు నిత్యావసర సరుకులు నిరంతరాయంగా అందుబ ాటులో ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు.

-నిల్వలు అందుబాటులో ఉంచాలి

మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా వ్యాపారులు కనీసం 30 నుంచి 45 రోజుల పాటు సరిపడా నిల్వలు ఉంచుకోవాలని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టించడం, ధరలు పెంచడం, అక్రమ నిల్వలు, బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్కెట్లలో అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, సరుకుల నిల్వల వివరాలు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు, విక్రయ బిల్లులను పరిశీలిం చాలని ఆదేశించారు. ధరల పెరుగుదల, సరుకుల కొరత తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. ప్రజలు నిత్యావసర సరుకుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

అనవసరంగా అధిక మొత్తంలో సరుకులు కొనుగోలు చేసి నిల్వ చేసుకోవద్దని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో వెస్లీ బేక్ హౌస్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 30



కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వెస్లీ బేక్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తమ మేనకోడలు ఏర్పాటు చేసిన నూతన వ్యాపార సంస్థ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో మంత్రి పాల్గొని, నిర్వాహకులకు అభినం దనలు మరియు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ప్రారంభమైన వెస్లీ బేక్ హౌస్ వ్యాపార రంగంలో మంచి గుర్తింపు సాధించి, వినియో గదారుల ఆదరణతో దినదినాభివృద్ధి చెందా లని ఆకాంక్షించారు. నూతన వ్యాపార సంస్థల స్థాపన ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగు తాయని, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్ర మంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియో జకవర్గ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి, ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి బి. సంజీవ్ రావు, కూకట్‌పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ మేకల మైఖేల్, కూకట్‌పల్లి డివిజన్ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ఏఎంసి పనింద్ర కుమార్, ఉమ్మడి కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్యాణ్ బాబు, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వెస్లీ బేక్ హౌస్ యాజమాన్యానికి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.

స్వచ్ఛత మన బాధ్యత.శ్రమదా నం మన కర్తవ్యం అంటున్న జిల్లా కలెక్టర్,ఎస్పీ

తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగాయాదాద్రి భువ నగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోని చెరువు కట్ట పైన శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఐఏఎస్,జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ పాల్గొ ని స్వయంగా శ్రమదానంచేశారు. ఈ సందర్భంగా భువనగిరి పట్ట ణంలోని చెరువు కట్టపైన పరిస రప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి చెత్తాచెదా రాన్నితొలగిస్తూ పరిసరాల పరిశుభ్రతకు తమ వంతు కృషి చేశారు. ప్రజలకు పరిశుభ్రత,వ్యక్తి గత బాధ్యత, సామాజిక సేవ యొక్క ప్రాధాన్య త ను తెలియ జేశారు. పోలీసు అమరవీరుల త్యాగాల ను స్మరించు కుంటూ నిర్వహిస్తు న్న సంస్మ రణ వారోత్సవాల్లో భాగం గా కేవలం పోలీసు సేవల కే పరిమితం కాకుండా,సమాజ హితం,ప్రజా సంక్షేమం,సామాజి క బాధ్యత వంటి అంశాలపై ప్రజ ల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలొ జిల్లా కలెక్టర్ ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ లక్ష్మినారా యణ డిఎస్పీలు రవీందర్,శ్రీనివాస్ నాయుడు, సురేష్,సీఐలు హను మంత్ నా యక్,సత్యనారాయణ,వెంకటే శ్వర్లు, చంద్రబాబు, ఆర్ఐ శ్రీనివా స్,వెంకటేశ్వర్లు రూరల్ ఎస్ఎచ్ ఓ అనిల్ ఎస్ఐలుపోలీస్ సిబ్బం ది, మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి,గ్రంధాలయ చైర్మన్ అవై స్ చిస్థి,హైదరాబాద్ డిఫెన్స్ వి ద్యార్థులు,డ్రైవీకర్స్ తదితరు లు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడాలి ఇల్- నినో అవగాహన సమావేశం

-30 వ వార్డు కౌన్సిలర్ ఎండి.లయిక్ అహ్మద్.

తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.



భువనగిరి మున్సిపాలిటీ పరిధి లోని 30వ వార్డు పహాడి నగర్ లోని ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్ లో ఈరోజు త్రాగునీటి పొదుపుపై అవగాహన వార్డు సభ నిర్వహించడం జరిగింది.ఈ అవగాహన సభకు ముఖ్య అతిథిగా 30వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. లయిక్ అహ్మద్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లా డారు. ప్రతిఒక్కరూ మంచినీటిని ఎంతో పొదుపుగా, బాధ్యతగా వాడుకో వాలని రాబోయే రోజుల్లో తాగు నీటి కొరతఉండే అవకాశం ఉంది అందుకే ఇప్పటి నుండే నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవస రాల కోసం కాపాడుకోవా లని మున్సిపల్ నల్లా వచ్చినప్పు డు పైపులతో కార్లు కడగడం, ఇంటి బయట గోడలు,వాకిళ్లు కడగడం వంటివి చేయ రాదని అన్నారు.రాబోయే 8 నెలల పాటు ఎండల తీవ్రతతో,భూగర్భ జలాల అడు గంటడం వలన మంచినీటి సమ స్య తలెత్తే అవకాశం ఉంది. ఇప్పటి నుండి పొదుపు చర్యలు పాటిస్తే రాబోయే వేసవిని సుల భంగా అధిగమిం చవచ్చని అన్నా రు.వార్డు ప్రజలందరూ సహకరిం చి ఈ విపత్తును ఎదుర్కో వాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ గోలి నరేందర్, ఆర్.పి.బ్రమరాంబ అంగ్వాడీ టీచర్ ఫౌజియా,నా యకులుఎండి. మన్సూర్, నిఖిల్ వహిద వార్డు ప్రజలు పెద్ద ఎత్తు న పాల్గొన్నారు.

మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.



మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియో గం చేసుకొని వివిధ ఉపాధి అవ కాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఆలేరు మండల గుండ్ల గూడెం గ్రామంలో నిర్వహిం చిన ప్రత్యేక గ్రామ సంఘం,సంఘబం ధం సమా వేశం మరియు మహి ళా సంఘాల సభ్యుల స్క్రీనింగ్ క్యాంపును జిల్లా కలెక్టర్ సంద ర్శించి, మహిళా సంఘాల సభ్యు లతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ..గ్రామీణ ప్రాంతా ల్లోని మహి ళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్ర భుత్వం వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం, బ్యాంకు రుణా లు,సబ్సిడీలు అందిస్తోందని తె లిపారు. మహిళాసం ఘాలసభ్యు లు తమ నైపుణ్యాలు,ఆసక్తుల కు అనుగుణంగా టైలరింగ్, కిరాణా దుకాణాలు, కంప్యూ టర్ కేం ద్రాలు,డ్రోన్ సేవలు,వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు తదితర స్వయం ఉపాధి యూనిట్లను ఏ ర్పాటుచేసుకోవాలని సూచించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (RSETI)ద్వారామహిళ లకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి,అర్హతను బట్టి స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకు రుణాలు,సబ్సిడీలు పొందేలా మార్గదర్శకత్వం కల్పి స్తామని తెలిపారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా యూని ఫామ్ ల తయారీ,క్యాంటీన్ల నిర్వ హణ వంటి ఉపాధి కార్యక్రమా లను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొ న్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను విని యోగించ ుకొని ఆర్థిక స్వావలం బన సాధించాలని పిలుపునిచ్చా రు.అలాగే,మహిళల ఆరోగ్యపరి రక్షణలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (PHC) ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన ట్లు తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొందరి వైద్య పరీక్షల నివే దికలు ఆలస్యమైనప్పటికీ, త్వర లోనే సంబంధిత మహిళలందరి కీ పూర్తి నివేదికలు అందజేసేలా చర్యలు తీసుకుంటామని వెల్ల డించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, DPM (IB),MPDO, MRO, APM -- ఆలేరు,గ్రామ సర్పంచ్, మండల సమాఖ్య అధ్యక్షురాలు, సంబం ధిత అధికారులు, మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఎలినోవో వర్షాభావ ప్రభావం వలన కాలనీ ప్రజలకు అవగాహన కొరకు వాల్ పోస్టర్లు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ అక్టోబర్ 30

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాటర్ బోర్డు అధికారులు నాగరాజు సతీష్ ఇచ్చిన వాల్ పోస్టర్లు కాలనీలో అంటించడం జరిగి ంది, ఎలినోవో వర్షాభావ ప్రభావం వలన కాలనీ ప్రజలకు అవగాహన కొరకు వాల్ పోస్టర్లు అతికించడం జరిగింది. అదేవిధంగా డ్రైనేజీ క్లీన్ చేసిన మట్టి కుప్పలు నేడు మొత్తం తొలగించి శుభ్రం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి కార్య దర్శి రాంచందర్రావు శ్రీధర్ లక్ష్మీనారాయణ నాని తదితరులు పాల్గొ న్నారు కాలనీలో ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరించడానికి శ్రేయ శక్తుల కృషి చేస్తానని అధ్యక్షులు జె పురంధర్ రెడ్డి కాలనీ ప్రజలకు తెలియజేశారు.

వలిగొండలో పట్టభద్రుల ఓటరు నమోదు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.

వలిగొండ మండల కేంద్రంలో వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్ట భద్రుల నియోజక వర్గ ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాన్ని ఎమ్మె ల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈరోజు పరిశీలించారు.ఈ సందర్భంగా ఓటరు నమోదు కేంద్రంలోజరుగు తున్న ప్రక్రియ ను,ఆన్‌లైన్ ద్వారా పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునే వి ధానాన్ని,ఇప్పటివరకు జరిగిన నమోదు ప్రక్రియ పురోగతిని సం బంధిత నా యకులను అడిగి తెలుసు కున్నారు. అర్హులైన పట్ట భద్రులందరూ తమ ఓటు హక్కు ను పొందేందుకు నిర్దీత విధానం లో ఆన్‌లైన్ ద్వారా ఓటరుగా న మోదు చేసుకోవాలని సూచించా రు. పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించు కునేం దుకు వీలుగా నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ పట్ట ణ,మండల ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రాయగిరి కమాన్ వద్ద యాదాద్రి స్వాగత తోరణ నిర్మాణానికి పూజా కార్యక్రమం

-పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వా మి దేవస్థానానికి వచ్చే భక్తులు, సందర్శకులకు ఆహ్వానం పలికే లా భువనగిరిలోని రాయగిరి కమాన్ వద్ద నూతనంగా నిర్మించ నున్నయాదాద్రి స్వాగత తోరణం నిర్మాణ పనులకు సంబంధించి నిర్వహించిన పూజా కార్యక్రమం లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, యాదాద్రి దేవస్థానం బోర్డు చైర్మ న్ ఎం.ఎస్.ఎన్. రెడ్డి మరియు పాలక మండలి సభ్యులతో కలి సి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజల్లోపాల్గొని స్వాగత తోరణ నిర్మాణ పనులు ఎలాంటి ఆటం కాలు లేకుండా సజావుగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. యాదాద్రి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువ చ్చేలా, చైర్మన్ ఎమ్ ఎస్ ఎన్ రెడ్డి వారి సొంత నిధులతో స్వాగత తోరణం నిర్మా ణం చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. యాదాద్రి క్షేత్ర ప్రాముఖ్యతకు, ఆధ్యాత్మిక వైభవానికి అనుగు ణంగా ఈస్వాగత తోరణం నిర్మా ణం ఉండాలని, నిర్మాణ పనుల ను నాణ్యతా ప్రమాణాల తో చేప ట్టాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేశ్వ ర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకు లు,కౌన్సిలర్లు, నియోజకవర్గ పరి ధిలోని ప్రజాప్రతినిధులు,నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ విద్యుత్ కనెక్షన్లు తీసివేసి విద్యుత్ను ఆదా చేయండి

-సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్.

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 30 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ గాజులరామారంలోని ప్రభుత్వ భూములలో వెలిసిన అనేక అక్రమ బస్తీలలో ఉన్నటువంటి గృహాలకు ఎటువంటి విద్యుత్ కనెక్షన్ లేకుండా కేవలం వైర్ల ద్వారా విద్యుత్ పొందుతూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నారని అలాంటి కనెక్షన్లను గుర్తించి తొలగించి విద్యుత్ హోదా చేయాల్సిందిగా నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో గాజులరామారం సబ్ ఇంజనీర్ సునైనా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గాజులరా మారంలోని ప్రభుత్వ భూములు కబ్జాదారులు కబ్జాలు చేసి అనేక వందల ఇండ్లను నిర్మించి కొన్నింటికి ఎలాంటి విద్యుత్ మీటర్లు లేకుండా నీటికి విద్యుత్తును పొందుతున్నారని ఇప్పటికే ఎల్ నినో ప్రభావంతో నీరు లేకపోవడం వల్ల విద్యుత్తు తగినంతగా ఉత్పత్తి లేకపోవడం వల్ల విద్యుత్తును కూడా ఆదా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్న సందర్భంలో ఇక్కడి విద్యుత్ అధికారులు మరియు సిబ్బంది విద్యుత్ చౌర్యాన్ని అడ్డుకొని విద్యుత్తును ఆదా చేయాల్సిన బాధ్యత ఉందని కావున భారత కమ్యూనిస్టు పార్టీ ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శి హరినాథ్ రావు కోశాది కారి సదానంద యువజన సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ సిపిఐ నాయకులు నర్సింహులు, శ్రీనివాస్,విట్టల్ పాల్గొన్నారు.

నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలి -- కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 30 :తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ చింతల్ డివిజన్ పరిధిలోని సంజీ వయ్య నగర్ లో నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో చింతల్ – కుత్బుల్లాపూర్ ఆర్య వైశ్య సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయ కులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు ఈ సందర్భంగా యాగంలో పాల్గొని నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, నీటి ఎద్దడి లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల ందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉం డాలని ప్రార్థించినట్లు తెలిపారు అనంతరం కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ను శాలువాతో ఘనంగా సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్ర మంలో చింతల్ కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు విజయ్ గుప్తా, ప్రభు రాజు గుప్త, శ్రీనివాస్ గుప్తా, కృష్ణ ,రాజు,ఆంజనేయులు గుప్త తదితరుల తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

నాలుగో రోజు కొనసాగుతున్న పోరాటం

-డంపింగ్ యార్డ్ తరలింపు పై మల్కాజ్గిరి

-ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన ర్యాలీకి

సంఘీభావం తెలిపిన - నాగోల్ డివిజన్

నాయకులు.

ఎల్బీనగర్,అక్టోబర్ 30,తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



జవహర్నగర్ డంపింగ్ యార్డ్ను అక్కడి నుంచి తరలించి ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలనే డిమాండ్తో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన ర్యాలీ నేటితో నాలుగో రోజు కొనసాగింది. ఈ సందర్భంగా ఈరోజు నిర్వహించిన ర్యాలీలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొని, ఈటల రాజేందర్ కి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల శ్రీనివాస్, రాఘవాచారి తదితర నాయకులు కూడా పాల్గొన్నారు. జవహర్నగర్ డంపింగ్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలనే డిమాండ్ తో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజల సమ స్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, నాయ కులు మరియు స్థానిక ప్రజలు తమ గళాన్ని వినిపిస్తున్నారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలి

-నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల దీక్షకు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సంపూర్ణ సంఘీభావం.

తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.



ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్య సిబ్బందికి ఆరోగ్య భద్రత లేకపో వడం దురదృష్టకరమని అలాం టి కాంగ్రెస్ ప్రభుత్వంను దించాల ని బీజేపీ పార్టీ మాజీ జిల్లా అధ్య క్షులు పాశం భాస్కర్ పిలుపుని చ్చారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరే కార్యాలయం వద్ద నేషన ల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్,ఔట్సో ర్సింగ్ ఉద్యోగులు చేపట్టిన18 వ రోజు నిరసన దీక్షకు దీజ్రో మాజీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ సంపూర్ణ సంఘీ భావం ప్రకటించారు. భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా కొనసా గుతున్న ఉద్యోగుల దీక్షా శిబిరా న్ని ఆయన సందర్శించి వారికి బీజేపీ తరఫున పూర్తి మద్దతు తెలియజేశారు.పాశం భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజారోగ్య పరిరక్షణలో,ముఖ్యం గా గ్రామీణప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిం చడంలో NHM ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తు న్నారని కొనియాడారు. కరోనా వంటి క్లిష్ట సమయా ల్లో ప్రాణాల ను సైతం లెక్కచేయకుండా సేవ లందించిన సిబ్బంది పట్ల ప్రభు త్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని డి మాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం 60% నిధులు సమకూర్చుతుంద న్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పరిధిలో రెగ్యులరైజేషన్ చేసుకో వచ్చని ఆదేశాలుఇచ్చిందన్నారు 20 సంవత్సరాలుగా సేవలంది స్తున్న ఉద్యోగులనుఇతర రాష్ట్రా ల్లో రెగ్యులరైజేషన్ చేశారని గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రెగ్యులరైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ కాంట్రాక్టు మరి యు అవుట్సోర్సింగ్ వ్యవస్థను రద్దుచేసి ఉద్యోగులను రెగ్యుల రైజేషన్ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిల బెట్టుకో వాలని డిమాండ్ చేశారు. హక్కులను సాధిం చేవరకు ఉద్య మించాలని పిలుపునిచ్చారు.

- ప్రధాన డిమాండ్లు:

సమాన పనికి సమాన వేతనం' సూత్రం ప్రకారం ఉద్యోగులందరి కీ న్యాయమైన వేతనాలు చెల్లిం చాలి.ఏళ్ల తరబడి కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందిని క్రమబద్ధీకరించి,తగి న ఉద్యోగ భద్రత కల్పించాలి.ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరిపి,వారి సమస్యల ను పరిష్కరించాలి.ఉద్యోగులు చేస్తున్న ఈ న్యాయ పోరాటానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వారి డి మాండ్లు నెరవేరే వరకు కలిసి పో రాడుతామని ఈ సందర్భంగా పాశం భాస్కర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి జైనపల్లి శ్యాం సుందర్ రెడ్డి,జిల్లా కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు,చీనవీ ఉద్యోగ సంఘా సిబ్బంది పాల్గొ న్నారు.



బంగారం ధరలు



manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890

MANEPALLY DIGITAL GOLD APP

Google play App Store

GOLD & SILVER RATES

24 kt	₹	1,42,250	10gms
22 kt	₹	1,30,400	10gms
SILVER	₹	1,92,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేసిన పిఎసిఎస్ చైర్మన్ పక్కిరు కొండల్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.

భువనగిరి పిఎసిఎస్ ఆధ్వర్యం లోబొల్లేపల్లి,హుస్నాబాద్,బస్వా పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసి న వడ్ల కొనుగోలుకేంద్రాన్ని ప్రారం భించిన భువనగిరి పిఎసిఎస్ చైర్మన్ పక్కిరు కొండల్ రెడ్డి. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలుప్రక్రియ సజావుగా జరి గేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు ప్రభుత్వం అండ గా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఎ .కృష్ణారెడ్డి ,మాజీ amc చైర్మన్ రేఖ బాబూరావు, పిఎసి ఎస్ డైరెక్టర్లు,గడ్డమీది వీరస్వా మి రాసాల శ్రీశైలశీ,రాంపల్లి నరే ష్,ఉదరి పాపమ్మ,సర్పంచ్ లు గోద శ్రీనివాస్, మచ్చ బిక్షపతి,కౌ న్సిలర్ తుమ్మేటి పాండు యాద వ్ చిక్కుల వెంకటే శం,జిట్ట కృష్ణ రెడ్డి,హరినాథ్ యాదవ్,వల్లపు సత్తయ్య,ఎల్ ఏ టి ధర్మారెడ్డి, అశోక్,శ్రీశైలం,రవి,సంఘ సీఈవో ఏం రామలింగ చారి సిబ్బంది ఇతర నాయకులు,రైతులు తది తరులు పాల్గొన్నారు.

కొండమడుగులో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.

బీబీనగర్ మండల కొండమడు గు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భం గా రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా ధాన్యం కొనుగో ళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పొట్లోళ్ల శ్యామ్ గౌడ్, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,స్థానిక సర్పంచ్,సీనియ ర్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి,గడ్డం బాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వాకి టి చంద్రశేఖర్ రెడ్డి,డైరెక్టర్లు,ఉప సర్పంచ్,ఇతర నాయ కులు, అధి కారులు,రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్,చైల్డ్ కేర్ ఇన్స్టిషన్ లలో స్వచ్ఛతా సేవ కార్యక్రమం

తెహెల్కా న్యూస్ భువనగిరి 30-10-2026.



జిల్లా మహిళా శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యం లో స్వచ్ఛతా సేవ కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్వాడి సెంట ర్లలో మరియు చైల్డ్ కేర్ ఇన్స్టి షన్ లలో పరిశుభ్రత.గర్భిణీ.బా లింతల పిల్లల ఆరోగ్యం కోసం స్వచ్ఛత కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధుల తో కలసి కార్యక్రమా లను నిర్వహించి నిర్వహించి. పోషణ్ జన ఆందోళన్ డాష్ బో ర్డులో అప్లోడ్ చేయాలని జిల్లా సంక్షేమ అధికారి శ్రీనివాస్ తెలి పారు.ఈఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధు లు,సిడిపిఓలు,సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు.సంక్షేమ శాఖ లో పని చేస్తున్న అన్ని విభాగాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

అక్రమ సంబంధం నేపథ్యంలో భర్త హత్య

- భార్య సహా ముగ్గురి అరెస్ట్
- సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాలతో కేసును ఛేదించిన పోలీసులు.
- వివరాలు వెల్లడించిన బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి.



కామారెడ్డి, అక్టోబరు 30 (తెహెల్కా న్యూస్ :

అక్రమ సంబంధాల నేపథ్యంలో భార్య మరో ఇద్దరితో కలిసి భర్తను హత్య చేసిన ఘటన బాన్సువాడ మండలం హన్మాజీపేట్ గ్రామంలో వెలుగుచూసింది. ఈ కేసులో భార్యతో పాటు మరో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాన్సువాడ డీఎస్పీ పి. విఠల్ రెడ్డి శుక్రవారం వివ రాలు వెల్లడించారు. హన్మాజీపేట్ గ్రామానికి చెందిన చాకలి అలియాస్ గుమ్మడి కాశిరాం (26) ఈ నెల 23న రాత్రి గ్రామ శివారులోని వచ్చేరు చెరువు వద్ద హత్యకు గురయ్యాడు. మృతుడి తండ్రి భూమయ్య ఫిర్యాదుతో తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు, పోస్టుమార్టం ప్రాథమిక నివేదిక ఆధారంగా హత్యగా నిర్ధారించి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక బృందం స్థానిక సమాచారం, సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల దృశ్యాలను విశ్లేషించి నిందితులను గుర్తించింది.

–చేతులు పట్టుకుని సహకరించిన మరోనిందితుడు

విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం.. మృతుడి భార్య గుమ్మడి సవితకు చింతకింది రాము (26), పసుపుల సంతోష్ (25)లతో ఉన్న అక్రమ సంబంధాల నేపథ్యంలో కాశిరాంను హత్య చేయాలని పథకం పన్నారు. ఈ క్రమంలో 23న రాత్రి మద్యం సేవించేందుకు కాశిరాంను తీసుకెళ్లి, మద్యం మత్తులో ఉన్న అతని మెడకు రాము నైలాన్ తాడు బిగించి హత్య చేశాడు. సంతోష్ అతని చేతులను పట్టుకుని సహకరించాడు. అనంతరం మృతదేహాన్ని చెరువులో పడవేసి ఆధారాలు మాయం చేసేందుకు ప్రయత్నిం చారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ముగ్గురిని అరెస్టు చేసి, మొబైల్ ఫోన్లు, ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన బాన్సువాడ ఎస్‌హెచ్ఓ టి. శ్రీధర్, క్రైమ్ టీమ్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

“దర్గా షరీఫ్” లో ఘనంగా ఉర్స్ ఉత్సవాలు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 30 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ చింతల్ డివిజన్ దర్గా షరీఫ్ లో ఉర్స్ – ఈ – షరీఫ్ ఆఫ్ హజ్రత్ జిందా షాహ్ మదార్ (ఆర్.ఏ.) వేడుకల్లో భాగంగా ఈరోజు నిర్వహించిన చిరాగ్, కవ్వాలి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగా జమునా తహజీబ్ కు నిదర్శనం హైదరాబాద్ నగరమని, మతసామరస్యం, ఐకమ త్యంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, మసీద్ కమిటీ ప్రెసిడెంట్ ఎండీ.అబ్దుల్ ఖాదర్, సలహా దారులు ఎండీ.సిరాజ్, ఎండి.రషీద్, ఎండీ. రియాజ్, సభ్యులు బాబుమి యా, గౌస్ భాయ్, వాజిద్, షేక్ అలీ, సీనియర్ నాయకులు ఫెరోజ్, బస్వరాజ్, ఆకుల ప్రభాకర్ గుప్తా, జల్దా లక్ష్మీనాథ్, మంజూర్ అలీ, సతీష్ గట్టోజి, మెహరున్నిసా బేగం, జునైద్, శౌకత్ అలీ, రమ్మీ గౌడ్, అల్లావు ద్దీన్, ఇర్ఫాన్, జునైద్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

15 ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న సీనియర్ నాయకుడికి వచ్చే జిహెచ్ఎంసి కార్పొరేటర్ టికెట్ కేటాయించాలి

- అంబర్‌పేట్‌లో తెల్జిర్ శ్రీనివాస్ యాదవ్‌కు అవకాశం కల్పించాలని పార్టీ శ్రేణుల విజ్ఞప్తి

అంబర్‌పేట్ : అక్టోబర్ 30 తెహెల్కా న్యూస్ ;

నియోజకవర్గంలో గత 15 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న సీనియర్ నాయకుడు తెల్జిర్ శ్రీనివాస్ యాదవ్‌కు రాబోయే జిహెచ్ఎంసి కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీ టికెట్ కేటాయించాలని స్థానిక నాయకులు, కార్య కర్తలు కోరుతున్నారు. దీర్ఘకాలంగా పార్టీనే నమ్ము కొని, కష్టసుఖాల్లో కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న శ్రీనివాస్ యాదవ్‌కు తగిన గుర్తింపు ఇచ్చి పార్టీ కష్టకాలంలోనూ వెన్నంటి నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన పాత్ర పోషిస్తున్న ఆయనకు అవకాశం కల్పిస్తే పార్టీకి మరింత బలం చేకూరు తుందని, పార్టీ కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న నిబద్ధత కలిగిన నాయకులకు ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలో పేతం అవుతుందని కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్ఠానం, ముఖ్య నాయకత్వం తెల్జిర్ శ్రీనివాస్ యాదవ్ సేవలను గుర్తించి అంబం ర్‌పేట్ నియోజకవర్గంలో కార్పొరేటర్ అభ్యర్థిగా అవకా శం కల్పించాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నారు.



విందు విలాస్ కిచెన్స్ & బాంక్వెట్స్ గ్రాండ్ ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ : అక్టోబర్ 30 : తెహెల్కా న్యూస్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన విందు విలాస్ కిచెన్స్ ఁ బాంక్వెట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్‌ను సందర్శించి, నిర్వాహకులు రామ్ గోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియ జేశారు. నూతనంగా ప్రారంభించిన ఈ రెస్టారెంట్ ప్రజలకు మంచి ఆతిథ్యాన్ని అందిస్తూ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ సెక్రటరీ గణేష్, డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు షకీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, జెస్సీ, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా తరలిస్తున్న మహిళ అరెస్ట్

- రూట్ వాచ్‌లో 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం.
- మహిళపై ఎక్సైజ్ ప్రొహిబిషన్ కేసు నమోదు.

కామారెడ్డి, అక్టోబరు 30 (తెహెల్కా న్యూస్):

కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం యెల్లంపేట గ్రామ పరిధిలో శుక్రవారం నిర్వహించిన రూట్ వాచ్‌లో 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకు న్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పోశెట్టి ఆధ్వర్య ంలో ఎక్సైజ్ ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ జోన్, కానిస్టేబుళ్లు మహమ్మద్ గోరి, పవన్ తదితర సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో హీరో యాక్టివా వాహనం (నంబరు టీజీ 17 బిఏ 5823)పై 10 లీటర్ల నాటుసారాను తరలి స్తున్న యెల్లంపేట గ్రామా నికి చెందిన గుగులోత్ సుగుణను గుర్తించారు. ఆమె నుంచి నాటుసారాను స్వాధీనం చేసుకుని ప్రొహి బిషన్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు అధికా రులు తెలిపారు. జిల్లాలో అక్రమ నాటుసారా తయా రీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టప్ర కారం కఠిన చర్యలు తీసుకుం టామని ఎక్సైజ్ అధికా రులు హెచ్చరించారు. అక్రమ మద్యం కార్యకలా పాలను అరికట్టేందుకు నిరంతరం నిఘా కొనసా గిస్తామని, అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు, దాడులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.



లింగోజిగూడ డివిజన్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం



ఎల్బీనగర్,అక్టోబర్ 30, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

హైదరాబాద్ –రంగారెడ్డి –మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఎల్బీనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి లింగోజిగూడ డివిజన్ పరిధిలోని పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని,ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలని సూచించారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, సీనియర్ నాయకులు తిలక్ రావు,రాకేష్ ఠాగూర్, గంగపుత్ర భాస్కర్,నర్సింహా గుప్తా,జగన్నాద్ రెడ్డి,తోట రాజశేఖరరెడ్డి, దయానంద్, పార్షపు శ్రీధర్, శ్రీకాంత్, కుమార్,చిత్రం సాయి, ఆనంద్, ప్రసాద్, ప్రకాష్, వెంకట్ రెడ్డి,ఉమ మహేశ్వర్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

బాలల భద్రతకు పోక్సో చట్టంపై అవగాహన

కామారెడ్డి, అక్టోబరు 30: (తెహెల్కా న్యూస్):

బాలల హక్కుల పరిరక్షణ, లైంగిక వేధింపుల నివారణ, సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై విద్యా ర్థులకు అవగాహన కల్పించాలని సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ సూర సుమలత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. నాగరాణి సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ‘సురక్షిత్ బచ్పన్ అభియాన్’లో భాగంగా లయోలా పాఠశాలతో పాటు రాజంపేట మండ లంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠ శాలలో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పోక్సో చట్టం--2012, బాలల హక్కులు, గుడ్‌టచ్--బ్యాడ్‌టచ్, బాల్య వివాహాల నిషేధం, లైంగిక వేధింపుల నివారణపై వివరించారు. ఎవరైనా వేధింపులకు గురిచేసినా, బెదిరించినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియా వినియో గంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులను తెరవకూడదని హెచ్చరించారు. సైబర్ వేధింపులు, ఆన్‌లైన్ బెదిరింపులు ఎదురైతే వెంటనే పెద్దలకు తెలియజేయాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అర్హులకు ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారు 15100 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు. కార్యక్రమాల్లో పోస్టర్ ఆవిష్కరణ, విద్యార్థులతో బాలల రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమాల్లో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫహీముద్దీన్, ప్రిన్సిపల్ వీరాచారి, డైరెక్టర్ సుజాత, ఎంఈఓ పూర్ణచందర్‌రావు, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ స్వరూప, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



బిజినెస్

ఫార్మా ఎగుమతులు రూ.1.54 లక్షల కోట్లు



న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27) సెప్టెంబరుతో ముగిసిన ప్రథమార్ధం (హెచ్1)లో భారత ఔషధ ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన దాదాపు 5 శాతం వృద్ధి చెంది 1,614 కోట్ల డాలర్లకు (సుమారు రూ.1.54 లక్షల కోట్లు) చేరుకున్నాయి. ఐరోపా, ఆసియాన్, లాటిన్ అమెరికా మార్కెట్ల నుంచి మన ఔషధాలకు బలమైన గిరాకీ లభించడం ఇందుకు దోహదపడిందని ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఫార్మెక్సిల్) గురువారం వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరం (2025-26) ఇదే కాలానికి ఫార్మా ఎగుమతులు 1,538 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఫార్మెక్సిల్ డేటా ప్రకారం.. ప్రథమార్ధంలో ఔషధ ఫార్ములేషన్లు, బయోలాజిక్స్, బల్క్ డ్రగ్స్, డ్రగ్ ఇంటర్మీడియెట్స్, సర్జికల్ ఉత్పత్తుల ఎగుమతుల్లో మంచి వృద్ధి నమోదైంది. రెండో త్రైమాసికంలో రూ.76,581 కోట్ల ఎగుమతులు: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబరు)లో ఔషధ ఎగుమతులు 3.05 శాతం పెరుగుదలతో 804 కోట్ల డాలర్లు (దాదాపు రూ.76,581 కోట్లు)గా నమోదయ్యాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి ఎగుమతులు 780 కోట్ల డాలర్లుగా ఉన్నాయి. కాగా, సెప్టెంబరు నెలలో అత్యధికంగా 274.40 కోట్ల డాలర్ల ఫార్మా ఎగువ ఎతులు జరిగాయని, గత సెప్టెంబరుతో పోలిస్తే ఇది 4.68 శాతం అధిక°మని ఫార్మెక్సిల్ తెలిపింది.ఐదో వంతు ఎగుమతులు యూఎస్‌కే..: ఈ ప్రథమార్ధంలో యూఎస్‌పనకు ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన దాదాపు 10 శాతం వృద్ధితో 328.82 కోట్ల డాలర్లకు చేరాయి. మొత్తం ఎగుమతుల్లో ఈ మార్కెట్ వాటా 20.38 శాతానికి పెరిగిందని ఫార్మెక్సిల్ తెలిపింది.

ఘనంగా శుభగృహ 'సుకృతి ప్రైడ్' బ్రోచర్ ఆవిష్కరణ

-హైటెక్ సిటీ ఆవాస హోటల్‌లో వైభవంగా కార్యక్రమం - ముంబై హైవే సమీపంలో 65 ఎకరాల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్

హైదరాబాద్, అక్టోబర్ 30:

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ శుభగృహ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 'సుకృతి ప్రైడ్' ఫేజ్ 1, 2, 3 ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరణ హైటెక్ సిటీలోని ఆవాస హోటల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎన్. కళ్యాణ్ చక్రవర్తి, మేనేజింగ్ డైరెక్టర్ జె. శ్రీనివాస్‌తో పాటు సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముంబై హైవే పరిధిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వెల్టూర్ (సదాశివపేట) ప్రాంతంలో సుమారు 65 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో సుకృతి ప్రైడ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు సంస్థ తెలిపింది. సొంత స్థలం, భవిష్యత్తు పెట్టుబడికి ఇది మంచి అవకాశం. ప్రాజెక్ట్ ప్రత్యేకతలు: క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, తొమ్మిది థీమ్ బేస్డ్ పార్కులు, విశాలమైన అంతర్గత రహదారులు, అవెన్యూ ప్లాంటేషన్, పిల్లల ఆటస్థలాలు, DTCP, RERA అనుమతులు, వాస్తు ప్రకారం లేఅవుట్. ముంబై హైవే, ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్‌కు సమీపంలో ఉండటం, పటాన్‌చెరు, BHEL, చందానగర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీకి సులభ రవాణా, ప్రముఖ విద్యాసంస్థలు, పరిశ్రమలకు దగ్గరగా ఉండటం ప్రత్యేక ఆకర్షణ.



విద్వేషాలకు వ్యతిరేకంగా 'బియాండ్ ది డివైడ్'

-హైదరాబాద్‌లో మూడు రోజుల సామరస్య ప్రదర్శన ప్రారంభం - నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో సందడి

హైదరాబాద్, అక్టోబరు 30:

మత సామరస్యం, సామాజిక ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో జమాతె ఇస్లామీ హింద్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'బియాండ్ ది డివైడ్ -- కౌంటరింగ్ హేట్, బిల్డింగ్ హార్మనీ' ప్రదర్శన శుక్రవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, అటవీ శాఖ ప్రధాన సంరక్షణాధికారి డాక్టర్ ప్రియాంక వర్గీస్, అమూమత్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఖలేదా పర్వీన్, భారతీయ సర్వధర్మ సంసద్ జాతీయ కన్వీనర్ గోస్వామి సుశీల్ జీ మహారాజ్, జమాతె ఇస్లామీ హింద్ తెలంగాణ అధ్యక్షుడు మహమ్మద్ అజరుద్దీన్ పాల్గొన్నారు. అపోహల తొలగింపునకు వేదిక: మతం, కులం, భాష ఆధారంగా పెరుగుతున్న విద్వేష భావాలకు అడుకట్ట వేయ డమే లక్ష్యంగా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు. వివిధ మతాల బోధనలు, మానవీయ విలువలు, మహిళల హక్కులు, ఇస్లామిక్ కుటుంబ వ్యవస్థ తదితర అంశాలను ప్రత్యే క విభాగాల ద్వారా వివరిసు ్నారు. ముస్లిం సమా జం, ఇస్లాం, మహిళల హక్కుల పై అపోహలను వాస్తవాలు, చారిత్రక ఆధారాలతో విశ్లేషించే గ్యాల రీలు ప్రత్యేక ఆకర్షణ. మూడు రోజుల నిర్వహణ: 'విద్వేషాలను ఎదుర్కొం దాం.. సామర స్యాన్ని నిర్మిద్దాం' నినాదంతో అక్టోబరు 30 నుంచి నవంబరు 1 వరకు ఎక్స్‌పో కొనసా గనుంది. ప్రదర్శనతో పాటు సెమి నార్లు, చర్చా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



ఇషాన్ కిషన్ వస్తే.. వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కేనా?

న్యూజిలాండ్‌తో నాలుగో టీ20కి టీమిండియా సిద్ధమైంది. ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి ఆధిక్యాన్ని మరింత పెంచుకోవాలని చూస్తోంది. అయితే తుది జట్టు ఎంపికలో ఓ చిక్కు ఎదురవుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న ఇషాన్ కిషన్ తిరిగి జట్టులోకి వస్తే ఎవరిని పక్కనపెట్టాలన్నది ఆసక్తికరంగా మారింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని కొనసాగించాలా? సంజూ శాంసన్‌కు మళ్లీ ఓపెనింగ్ బాధ్యతలు అప్పగించాలా? అన్న చర్చ మొదలైంది. వైభవ్ మెరుపులతో మారిన లెక్కలువెల్లింగ్టన్‌లో జరిగిన మూడో టీ20లో వైభవ్ సూర్యవంశీ 19 బంతుల్లోనే 45 పరుగులు చేశాడు. అభిషేక్ శర్మతో కలిసి తొలి వికెట్‌కు 133 పరుగులు జోడించాడు. వీరిద్దరి దూకుడుతో భారత్ 199 పరుగుల లక్ష్యాన్ని కేవలం 13.2 ఓవర్లలోనే ఛేదించింది. దీంతో వైభవ్‌ను కొనసాగించాలన్న వాదనకు బలం చేకూరింది. ఇషాన్ ఫిట్‌నెస్‌పైనే అందరి దృష్టి తొలి టీ20లో తొడ కండరాల గాయానికి గురైన ఇషాన్ కిషన్.. రెండు, మూడో మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఆక్లాండ్‌లో భారత జట్టు సాధన సమయంలో అతడు నెట్స్‌లో బ్యాటింగ్ చేశాడు. అయితే నాలుగో టీ20కి అందుబాటులో ఉంటాడా? లేదా? అన్నది ఇంకా స్పష్టత రాలేదు. సిరీస్‌ను భారత్ ఇప్పటికే 3-0తో కైవసం చేసుకోవడంతో మరి అతడిని ఆడిస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. స్పిన్నర్లకు అవకాశం దక్కేనా? కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఇప్పటివరకు ఈ సిరీస్‌లో ఆడలేదు. సిరీస్ భారత్ చేతిలోకి రావడంతో మిగిలిన మ్యాచ్‌ల్లో కొత్త ఆటగాళ్లకు అవకాశాలు కల్పించవచ్చనే అంచనా లున్నాయి. మరోవైపు ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ మైదానంలో బౌండరీలు చిన్నగా ఉండటంతో బౌలర్ల ఎంపిక కీలకం కానుంది. ఇషాన్ ఫిట్‌నెస్, జట్టు సమతూకాన్ని బట్టి తుది జట్టులో మార్పులు ఉండొచ్చు.



సఫారీ క్రికెటర్ తల్లిపై ఫ్యాన్ ఫన్నీ ప్లకార్డు.. నవ్వులు పూయించిన అభిమాని..

దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఓ సరదా సంఘటన చోటుచేసుకుంది. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్-బ్యాటర్ ర్యాన్ రికెల్టన్‌ను ఉద్దేశిస్తూ ఓ అభిమాని ఏమాత్రం భయం లేకుండా ప్రదర్శించిన ప్లకార్డు స్టేడియంలో నవ్వులు పూయించింది. ఈ ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న ఈ టెస్ట్ మ్యాచ్ మూడో రోజు ఆటలో ఈ ఘటన జరిగింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సమయంలో.. "ర్యాన్ రికెల్టన్, మీ అమ్మ సింగిల్‌గా ఉన్నారా?" అని రాసి ఉన్న ప్లకార్డును ఓ అభిమాని ప్రదర్శించాడు. బ్రాడ్‌కాస్టర్ కెమెరా అతడిపై దృష్టి సారించడంతో ఈ దృశ్యం అందరినీ ఆకర్షించింది. తొలుత ఈ విషయాన్ని గమనించని రికెల్టన్‌కు, సహచర ఆటగాళ్లు చెప్పడంతో మైదానంలోని భారీ స్క్రీన్‌పై చూసుకున్నాడు. ప్లకార్డుతో పాటు కెమెరాలో కనిపించిన ఆ అభిమాని, రికెల్టన్ తల్లిని ఉద్దేశిస్తూ ఫ్లయింగ్ కిస్ కూడా ఇచ్చాడు. ఇది చూసిన రికెల్టన్, వద్దన్నట్లుగా తల అడ్డంగా ఊపుతూనే చిరునవ్వు చిందించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఈ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో రికెల్టన్ 83 బంతుల్లో 42 పరుగులు చేశాడు. సిరీస్‌లోని తొలి టెస్టులో ఓపెనర్‌గా విఫలమవడంతో, ఆ తర్వాత అతడిని మిడిలార్డర్‌కు మార్చిన సంగతి తెలిసిందే.



స్పోర్ట్స్

అతడి నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది: ఆక్లాండ్‌లో ఓటమి తర్వాత శ్రేయస్ అయ్యర్ కామెంట్స్



న్యూజిలాండ్‌తో నాలుగో టీ20లో ఎదురైన ఘోర పరాజయానికి తమ బౌలింగ్ వైఫల్యమే ప్రధాన కారణమని భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అంగీకరించాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలోని మూడో ఓవర్లో కివీస్ బ్యాటర్లు దూకుడుగా ఆడి మ్యాచ్‌పై పట్టు సాధించారని, అదే తమ ఓటమిని శాసించిందని విశ్లేషించాడు. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 87 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది.ఈ మ్యాచ్ అనంతరం అయ్యర్ మాట్లాడుతూ, "కచ్చితంగా మా బౌలింగ్‌లో లోపాలున్నాయి. పవర్‌ప్లేలో, మరీ ముఖ్యంగా మూడో ఓవర్ నుంచి న్యూజిలాండ్ మ్యాచ్‌లో పట్టు సాధించింది. మా బౌలర్లు వారిని కట్టడి చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. గ్లెన్ ఫిలిప్స్ ఆడిన ఇన్నింగ్స్ అసాధారణం. అతను కొట్టిన కొన్ని షాట్లు అద్భుతం. ఈ సిరీస్ ఆసాంతం అతను నిలకడగా ఆడుతున్నాడు. అతని నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది" అని ఫిలిప్స్‌పై ప్రశంసలు కురిపించాడు.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్, గ్లెన్ ఫిలిప్స్ (49 బంతుల్లో 107), మైఖేల్ బ్రేస్‌వెల్ (25 బంతుల్లో 65) విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లకు 259 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇది టీ20ల్లో ఆ జట్టుకు అత్యధిక స్కోరు. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ ఓవర్లలో 172/9 స్కోరుకే పరిమితమైంది. కివీస్ బౌలర్ జాకబ్ డఫీ నాలుగు వికెట్లతో రాణించాడు. న్యూజిలాండ్‌లోని మైదానాల కొలతలు కొంతమంది భారత ఆటగాళ్లకు సవాల్‌గా మారాయని అయ్యర్ అభిప్రాయపడ్డారు. "ఇక్కడి మైదానాల గురించి మాకు ముందే తెలుసు. అయితే కొంతమంది ఆటగాళ్లు ఇలాంటి పరిస్థితుల్లో ఆడటం ఇదే మొదటిసారి. దానికి అలవాటు పడటానికి కొంత సమయం పడుతుంది.

9వ నెలలోనూ సమంత వర్కౌట్లు ప్రెగ్నన్సీ ఫిట్‌నెస్ జర్నీ వీడియో వైరల్!





ప్రముఖ నటి సమంత ప్రస్తుతం తన ప్రెగ్నెన్సీలో చివరి దశను ఆస్వాదిస్తున్నారు. త్వరలోనే పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్న ఆమె, గర్భంతో ఉన్నప్పటికీ తన ఫిట్‌నెస్ పట్ల ఏమాత్రం రాజీ పడటం లేదు. తాజాగా తొమ్మిదో నెలలోకి అడుగుపెట్టిన సందర్భంగా తన గర్భధారణ ప్రయాణంలో ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో తెలియజేస్తూ ఒక స్ఫూర్తిదాయక వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. 'ఎ9. ది ఫైనల్ ల్యాప్' (చివరి అంకం) అనే క్యాప్షన్‌తో ఆమె చేసిన ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఈ వీడియోలో సమంత తన గర్భం దాల్చిన మొదటి నెల నుంచి తొమ్మిదో నెల వరకు వివిధ దశల్లో చేసిన వర్కౌట్లను చూపించారు. ముఖ్యంగా, లేటెస్ట్ క్లిప్‌లో ఆమె ఛాతీకి దగ్గరగా డంబెల్ పట్టుకుని వెయిటెడ్ స్క్వాట్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. గర్భం కారణంగా తన శరీరం మార్పులకు అనుగుణంగా వ్యాయామ దినచర్యను ఎలా మార్చుకున్నారో సమంత గతంలోనే వివరించారు. "ఈ రోజుల్లో ట్రైనింగ్ కాస్త భిన్నంగా ఉంది. ఎక్కువగా శ్రమించడం కంటే, శరీరం చెప్పేది వినడంపైనే ఎక్కువ దృష్టి పెడుతున్నాను" అని ఆమె గతంలో ఒక వర్కౌట్ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇప్పుడు ఆమె షేర్ చేసిన వీడియో కూడా అదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. కాగా, సమంత తన భర్త, ప్రముఖ ఫిల్మ్‌మేకర్ రాజ్ నిడిమోరుతో కలిసి తమ తొలి బిడ్డకు స్వాగతం పలకనున్నారు. కొద్ది వారాల క్రితం, ఈ జంట కోయంబత్తూరులోని సద్గురు ఈశా ఫౌండేషన్‌లో తమ కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య సంప్రదాయబద్ధంగా సీమంతం వేడుకను జరుపుకున్నారు. సమంత, రాజ్ 2025 డిసెంబర్‌లో ఇదే ఈశా యోగా సెంటర్‌లోని లింగ భైరవి ఆలయంలో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. సమంత పోస్ట్‌పై నటి కృతి కర్బందా స్పందిస్తూ.. "మీ ముగ్గురికీ నా ప్రేమ" అంటూ కామెంట్ చేశారు. సమంత ఫిట్‌నెస్ స్ఫూర్తిపై అభిమానులు, తోటి నటీనటులు ప్రశంసలు కురిపిస్తున్నారు. గర్భంతో ఉన్నప్పటికీ చురుకుగా ఉంటూ ఎంతో మందికి ఆమె ఆదర్శంగా నిలుస్తున్నారు.

'ఛావా' డైరెక్టర్ నుంచి మరో బయోపిక్ ఆకట్టుకుంటున్న 'ఈతా' ట్రైలర్



బాలీవుడ్ నటి శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కొత్త చిత్రం 'ఈతా'. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ లావణీ కళాకారిణి విఠాబాయి నారాయణ్‌గావ్‌కర్ జీవితం ఆధారంగా ఈ బయోపిక్ తెరకెక్కుతోంది. 'ఛావా' వంటి బ్లాక్‌బస్టర్ చిత్ర దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. మహారాష్ట్ర జానపద సంస్కృతిలో భాగమైన లావణీ నృత్యంలో ఆరితేరిన విఠాబాయి పాత్రలో శ్రద్ధా కపూర్ ఒదిగిపోయినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఒక సాధారణ మహిళా కళాకారిణి తన ప్రయాణంలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలను ఇందులో కళ్లకు కట్టినట్టు చూపించారు. ఇది శ్రద్ధా కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోయే పాత్ర అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై దినేష్ విజాన్ నిర్మిస్తున్నారు. విలక్షణ నటుడు రణ్‌దీప్ హూడా కూడా ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

'అదుర్స్' బామ్మ ఇక లేరు.. సీనియర్ నటి వత్సల రాజగోపాల్ కన్నుమూత

ప్రముఖ దక్షిణాది సీనియర్ నటి వత్సల రాజగోపాల్ (92) చెన్నైలో కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభార సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తుది శ్వాస విడి చారు. ఆమె మృతితో సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుము కున్నా యి. నాటకరంగంలో విశేష గుర్తింపు పొందిన వత్సల, తన 60 ఏళ్ల వయసులో ప్రముఖ దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన 'రోజా' చిత్రంతో వెండితెరపై అడుగుపెట్టారు. ఆ తర్వాత తమిళం, తెలుగు భాషల్లో 400 కు పైగా చిత్రాల్లో నటించి తనదైన ముద్ర వేశారు. ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులకు ఆమె సుపరి చితురాలే. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'అదుర్స్' చిత్రంలో బామ్మ పాత్రలో ఆమె నటనకు మంచి మార్కు లు పడ్డాయి. బామ్మ పాత్రలైనా, ఇతర సహాయక పాత్రలైనా వాటికి సహజ త్వాన్ని అద్దడం లో ఆమె దిట్ట. సినిమాలతో పాటు పలు టీవీ సీరియ ళ్లలోనూ నటించి బుల్లితెర ప్రేక్షకులకు చేరువయ్యారు. వత్సల రాజగో పాల్ మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, నటీనటులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. చెన్నైలోని పల్లావరంలో ఉన్న ఆమె నివాసంలో భౌతికకాయాన్ని సందర్శ నార్థం ఉంచారు. శుక్రవారం సాయంత్రం క్రోమ్‌పేటలోని శ్మశాన వాటికలో ఆమె అంత్యక్రియలు జరగనున్నాయి.



PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com